

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 203 | పేజీలు 11 | వెల 4/- | మంగళవారం 22 జూలై 2025


### మహిళలకు బహుమతిగా

# ‘జీరో ఫేర్’ యుగానికి శ్రీకారం



మహిళల కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణ పథకాన్ని ఆగస్టు 15 నుంచి ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, ప్రయాణించిన మార్గం, ఆదా అయిన డబ్బు వంటి వివరాలతో ‘జీరో ఫేర్ టిక్కెట్’ జారీ చేయనున్నారు. ఇకపై రాష్ట్రంలో ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే కొనుగోలు చేయాలని నిర్ణయం తీసిన ప్రభుత్వం, ఆర్‌టీసీకి స్వయం విద్యుత్ ఉత్పత్తి, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ఆర్థికంగా లాభదాయకంగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది.

- 100 శాతం రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ.. ప్రభుత్వం నూతన విధానం
- ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాల ఏర్పాటు: సీఎం దిశానిర్దేశం
- ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకే ప్రాధాన్యం
- నిర్వహణ వ్యయం తగ్గింపు దిశగా చర్యలు
- సొంత విద్యుత్ ఉత్పత్తి, చార్జింగ్ స్టేషన్లతో ఆర్టీసీ స్వయంసమృద్ధి లక్ష్యం
- ప్రతి టిక్కెట్‌కీ ప్రయోజనం చూపే విధంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి సీఎం ఆదేశం
- ప్రతి మహిళా ప్రయాణికురాలికీ సులభంగా అర్థమయ్యే లబ్ధి వివరాలు
- ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకెళ్లే క్రొత్త ఆలోచనలు సిద్ధం
- ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం



### 2030 నాటికి

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ రూపాంతరం

- సమ్మిట్‌లో నిపుణుల చర్చల ఆధారంగా కీలక డిక్లరేషన్
- ఉత్పత్తి లక్ష్యాలు.. మౌలిక వసతుల అభివృద్ధి
- ఇన్నోవేషన్‌కు రూ.500 కోట్ల నిధులు
- 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం
- రెన్యూవబుల్ ఎనర్జీ కారిడార్ అభివృద్ధి
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు

## ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్‌కు ఏపీ అనుకూలం



- ❑ పరికరాలు ఉత్పత్తికి పెట్టుబడులతో రండి
- ❑ రాయలసీమ పెట్టుబడులకు హబ్
- ❑ 100 బిలియన్ డాలర్ల లక్ష్యం
- ❑ ‘మేడ్ ఇన్ ఇండియా’ లక్ష్యాలు నెరవేరేలా కొత్త పాలసీ
- ❑ ప్రతి ఇంటికీ పారిశ్రామిక వేత్త
- ❑ విశాఖ-అమరావతికి ఐటీ బూస్ట్
- ❑ స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి
- ❑ నాలెడ్జి ఎకానమీకి ఏపీ లక్ష్యం
- ❑ ఈసీఎం పాలసీ 4.0కి సీఎం చంద్రబాబు ఆమోదం

### ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# డ్రగ్స్, మానవ సంబంధాలపై అవగాహన

**మంగళగిరి, జూల్కై 21(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో “ప్రజానాడి” రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో “ప్రజానాడి” మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా తరువాయి 3లో..







## మహిళలకు బహుమతిగా

# 'జీరో ఫేర్' యుగానికి శ్రీకారం

- 100 శాతం రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ.. ప్రభుత్వం నూతన విధానం
- ఆర్టీసీకి భారం కాకుండా ఆదాయ మార్గాల ఏర్పాటు: సీఎం దిశానిర్దేశం
- ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకే ప్రాధాన్యం
- నిర్వహణ వ్యయం తగ్గింపు దిశగా చర్యలు
- సొంత విద్యుత్ ఉత్పత్తి, చార్జింగ్ స్టేషన్లతో ఆర్టీసీ స్వయంసమృద్ధి లక్ష్యం
- ప్రతి టిక్కెటికీ ప్రయోజనం చూపే విధంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి సీఎం ఆదేశం
- ప్రతి మహిళా ప్రయాణికురాలికీ సులభంగా అర్థమయ్యే లబ్ధి వివరాలు
- ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకెళ్లే క్రొత్త ఆలోచనలు సిద్ధం
- ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం




**అమరావతి, జూలై 21(ఎల్లో సింగం):** పంద్రాగస్టు నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఎక్కడనుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి... 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏయే రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

***ఆర్టీసీని లాభాల బాట పట్టించండి***

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారంకాకుండా... ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాలబాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి.. ఎటువంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్‌కు ఏపీ అనుకూలం

- ❑ పరికరాలు ఉత్పత్తికి పెట్టుబడులతో రండి
- ❑ రాయలసీమ పెట్టుబడులకు హబ్
- ❑ 100 బిలియన్ డాలర్ల లక్ష్యం
- ❑ 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా కొత్త పాలసీ
- ❑ ప్రతి ఇంటికీ పారిశ్రామిక వేత్త
- ❑ విశాఖ-అమరావతికి ఐటీ బూస్ట్
- ❑ స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి
- ❑ నాలెడ్జి ఎకానమీకి ఏపీ లక్ష్యం
- ❑ ఈసీఎం పాలసీ 4.0కి సీఎం చంద్రబాబు ఆమోదం



**అమరావతి, జూలై 21(ఎల్లో సింగం):** రాయలసీమలో శ్రీసిటీ, హిందుపూర్, కొప్పర్తిలాంటిచోట్ల ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి అనువుగా ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని సీఎం అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో కొత్తగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0' పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 2025-30ల మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా నూతన విధానంపై సీఎం చర్చించారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించటం, దేశీయంగా ఉత్పత్తి పెంపు, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని.. ఈ రంగంలో భారీగా డిమాండ్ ఉందని అధికారులు నివేదించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో సెల్ఫ్ రిలయన్స్, మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అయితే అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందన్నారు. అదే సమయంలో ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించటం అనేది కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాల్సింది గా సీఎం పేర్కొన్నారు. 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆకర్షించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం ఈ రంగంలో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాల్లో భూమి లభ్యత కష్టంగా ఉందని.. ఏపీకి ఇది సానుకూల అంశమని... రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరిశ్రమల్ని స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలున్నాయన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని స్పష్టం చేశారు. వీటితోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు.

***మూడు రీజియన్లు ఐటీ కంపెనీలకు అనుకూలం***

విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించటం ద్వారా ఒకేసారి ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖలో ఐటీ ఐటీఈఎస్ సంస్థలతోపాటు లేపాక్షినుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చన్నారు. ఈ ప్రాంతాల్లో కోవర్కింగ్ స్పేస్‌లను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతోపాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే విద్యారంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతోపాటు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అవకాశాలు లభ్యమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**


1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
*Email Id: yellowsingamcbn@gmail.com*
*Website : https://www.yellowsingam.com*

## 2030 నాటికి

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ రూపాంతరం

- సమ్మిట్‌లో నిపుణుల చర్చల ఆధారంగా కీలక డిక్లరేషన్
- ఉత్పత్తి లక్ష్యాలు.. మౌలిక వసతుల అభివృద్ధి
- ఇన్నోవేషన్‌కు రూ.500 కోట్ల నిధులు
- 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం
- రెన్యూవబుల్ ఎనర్జీ కారిడార్ అభివృద్ధి
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ: సీఎం చంద్రబాబు



**అమరావతి, జూలై 21(ఎల్లో సింగం):** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ– అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో కార్యక్రమం జరిగింది. 2030నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజులపాటు జరిగిన సమ్మిట్లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ, 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించారు. కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా పరిశోధనలు, కార్యాచరణ చేపట్టాలని పేర్కొంటూనే.. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని పొందుపర్చారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా దీన్ని తీర్చిదిద్దాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు. ఆవిష్కరణలు, పరిశోధనల కోసం రూ.500 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయం, గ్రీన్ హైడ్రోజన్ దిశగా కృషి చేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించాలని డిక్లరేషన్‌లో ప్రకటించారు.

### ప్రజలు విశ్వాసానికి నిదర్శనం

## కూటమి ప్రభుత్వ సుపరిపాలన

### మంత్రి సుభాష్‌కు ఘన స్వాగతం



**రామచంద్రపురం, జూలై 21(ఎల్లో సింగం)** ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని, ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం రామచంద్రపురం రూరల్ కాపవరంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందించి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందని, ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి పూర్తి స్థాయిలో కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కూటమి పాలనలో ప్రతి పేద కుటుంబానికి పూర్తిస్థాయిలో సంక్షేమం అందేలా కృషి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల బాగోగులు చూడడమే తమ ప్రధాన అజెండా అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కు అడుగడుగునా హారతులిచ్చి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# డ్రగ్స్, మానవ సంబందాలపై అవగాహన

మొదటి పేజీ తరువాయి..

ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల నాటక రూపంలో విద్యార్థులకు తెలియజేశారు. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు నాటక బృందం, సీ.కే పాఠశాల, కళశాల ఉపాధ్యాయిలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడండి



**సీతంపేట జూలై 21(ఎల్లో సింగం)**

పాలకొండ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లోనగర పంచాయతీ నడిబొడ్డున సర్వేనెంబరు 20-10, 2ఎ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకుమధ్యలో నున్న విలువైన స్థలాన్నిపాలకొండకు చెందిన కొందరు నాయకులు ఆక్రమణకు పావులుకదుపుతున్నార ని, ఈ కబ్జాదారులు పార్టీకండువాలు మార్చి మరింత ధైర్యంగా ఆక్రమణకు పాల్పడుతున్నారని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు ఆరోపించాయి. సదరు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి ని కుటిల పన్నాగంతోవశపరచుకునేందుకు సిద్ధమవుతున్నారని, సదరు ప్రభుత్వ భూమిపై 2005వ సంవత్సరంల ోఇచ్చిన ఇంజక్షన్ చెల్లదని, అదే డిక్రీ ఇంజక్షన్డిక్రీ దారు అదే స్థలాన్ని అమ్మజూపి పదిమంది నాయకులకు పట్టాలు కల్పించారన్నారు. ఈబాగోతం ఎస్సీ ఎస్టీ సంఘ నాయకులుఅడ్డుకోగా, కొన్నాళ్లు మౌనంగా ఉన్నా, తెరవెనకున్న నాయకుల హామీతో ఇప్పుడు మళ్లీకబ్జాకు హుందాగా రంగం సిద్ధం చేస్తూ,ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆక్రమించాలని చూస్తున్నారని ఆరోపించారు. డీ పట్టా భూమిపైఇచ్చిన పట్టాలు 2000 సంవత్సరంలో రద్దు చేసినట్లు రెవెన్యూ వారు చెబుతున్నారని, ఆస్థలంపై గతంలో అధికారులు ఎంక్వయిరీ చేసిఈ ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేశారని,ఈ బోర్డును కొందరు ప్రైవేట్ వ్యక్తులు పెకలించివారి కోర్టు కేసు బోర్డును పెట్టారని, వారు ఆ భూమిని స్వాధీన పరచుకోవాలని ఎలాంటి ఆర్డర్ఇవ్వలేదని, కేవలం ఇంజక్షన్ మాత్రమేఇచ్చిందని, ఇలాంటి స్థలాన్ని కబ్జా చేయడంమంచి పద్ధతి కాదన్నారు. ఈ స్థలంపై సమగ్రదర్యాప్తు జరిపి కబ్జాదారుల నుంచి రక్షించాలనికోరుతున్నారు. గతంలో ఎస్సీ ఎస్టీలకు కమ్యూనిటీహాల్ కింద ఇదే స్థలాన్ని కేటాయించారని, అలాగే కొందరు పేదలకు కూడా ఇదే స్థలాన్నివ్వడం జరిగిందని, ఇన్ని సమస్యలుండగా కబ్జాదారులు జేసీబీలు పెట్టి ఫెన్సింగ్ పోల్స్ పాతి, అక్రమంగా పునాదులు నిర్మించి రౌడీయిజాన్ని ప్రదర్శించడంపట్ల దళిత సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రనిరసన తెలియజేస్తూ సబ్ కలెక్టర్కు ఫిర్యాదుచేశామని పాలకొండ డివిజన్ దళిత నాయకులు బత్తిన మోహన్, గురుబిల్లి రవికుమార్, జామిఅనిల్, నల్లబారిక సురేష్, తిర్లంగి సుధాకర్ పాలకొండ పౌరసంఘ నాయకులు దుంపల చిన్ని బాబు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మెమో 57 ను తక్షణమే అమలు చేయాలి ఏపీటీఫ్ డిమాండ్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి అంబటి**

2003 ముందు నియామకం పొందిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి వారికి పాత పింఛను విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె సి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను జారీ చేసి ఏళ్ళు గడుస్తున్నా దాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు.తద్వారా 2003 కు ముందుఉద్యోగ నియామకం పొందిన ఉపాధ్యాయులు,ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2023 జులై నుండి ఉద్యోగులకు 12వ వేతన సవరణ జరగాల్సి ఉండగా రెండేళ్లు గడుస్తున్నా నేటికి ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయకపోవటం ఉద్యోగ,ఉపాధ్యాయుల,పింఛను దారులను తీవ్ర నిరాశకు గురిచేస్తుందన్నారు. తక్షణమే12వ వేతన సంఘాన్ని నియమించాలని కోరారు.2023 జులై నుండి మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.11 వ పీఆర్సీ బకాయిలు,ఇతర ఆర్థిక బకాయిలు సుమారు 25 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే ఉద్యోగుల ఖాతాలకు విడుదల చేయాలన్నారు.ఉద్యోగులు నెల నెల తమ జీతాల నుండి ఈ హెచ్ యెస్ కు కొంత జమచేస్తున్నప్పటికి చాలా రెఫరెల్ వైద్యశాలలు వాటిని అమలు చేయక పోవడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన అన్యాయానికి గురికావలసి వస్తుందన్నారు.కావున ప్రభుత్వం తక్షణం స్పందించి నిబంధనల మేరకు రిఫరల్ హాస్పిటల్స్ నడచుకొనేలా చర్యలు తీసుకోవాలని




కోరారు.అనంతరం బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు జీతాలు బిల్లులు అయ్యేలా పొజిషన్ ఐడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు.బోధనేతర కార్యక్రమాలు నుండి ఉపాధ్యాయులను తప్పించాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన ఆవాస ప్రాంతాల్లో పాఠశాలలు నెల కొల్పాలని కోరారు. కెజీబీవీ లలో పనిచేస్తున్న సిబ్బందికి కనిసవేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చిన్నారావు, అర్ఎన్ రాజు, రమేష్, దర్శనం, శ్రీనివాస్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాస సారే కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జులై 21, ఎల్లో సింగం**

నందిగామ మండలం అంబారుపేట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం నాడు జరిగిన ఆషాడ మాస సారే కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని, భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విశేష గుర్తింపు పొందిందని,ఆషాడ మాస సారే కార్యక్రమం భక్తుల మధ్య ఐక్యతను మరియు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని అన్నారు. ఆమె దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక భక్తులు,దేవస్థాన కమిటీ సభ్యులు, మరియు పలువురు ప్రముఖులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో జరిగి, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం

**విజయనగరం::జులై 21::ఎల్లో సింగం న్యూస్.**

పూజ్యులు గౌరవనీయులు ప్రియతమా సీనియర్ నేత శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారిని గోవా గవర్నర్గా నియమించడం ఎంతో సంతోషకరమైన వార్తని %ూ%. మణికంఠ రాజు అన్నారు... ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 25 సంవత్సరాలకు పైగా సేవలందించారు. 7 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014-2018లో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో వాణిజ్య పన్నులు, ఆబకారీ, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, ప్రణాళిక, రెవెన్యూవంటి



ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో వాణిజ్య పన్నులు, ఆబకారీ, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, ప్రణాళిక, రెవెన్యూవంటశాఖల్లో మంత్రిగా పనిచేశారు. - విజయనగరం రాజవంశం చివరి మహారాజా పూసపాటి విజయరామ గజపతిరాజు కుమారుడు. సింహాచలం ఆలయం, మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వంటి సంస్థల చైర్మన్. మన్సస్ సంస్థ ల ద్వారా దాన ధర్మాలకు ప్రసిద్ధి. మహనీయులకు దక్కిన అరుదైన గౌరవం అని మణికంఠరాజు అన్నారు

## సచివాలయాల్లో కానరాని సిబ్బంది .... మువ్వల

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**



బొబ్బిలి పట్టణంలో ఉన్న సచివాలయాల్లో పని చేస్తూ ఉండవలసిన దాదాపు 50 మంది సిబ్బంది. పని గంటల్లో ముగ్గురు లేక నలుగురే కనిపిస్తూ ఉన్నారు. వివిధ పనుల మీద వచ్చినటువంటి అర్జీదారులకి అందుబాటులో సిబ్బంది ఉండటం లేదని, సెక్రటరీ అని అడిగితే ఇప్పుడే బయటికి వెళ్లారని చెప్పటం పరిపాటి అయిపోయిందని జిల్లా అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మువ్వల శ్రీనివాసరావు అన్నారు.దీనికి ప్రధాన కారణం సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారుప్రధాన కారణం సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు,,ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీళ్ల పనితీరును పరిశీలించి అర్జీదారులకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు మువ్వల శ్రీనివాసరావు తెలిపారు.

## కైకలూరు 117 వ బూత్ లో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమం



కైకలూరు

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు 119 వ బూత్ లో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమంలో





కైకలూరు

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 119 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మంత్రి అచ్చెన్న కృషి

- నిమ్మాడలోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి 50 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- టెక్కలి నియోజకవర్గంలోని తక్కువ ఆదాయం కలిగిన 7 దేవాలయాలకు నెలకు 10 వేలు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి

టెక్కలి నియోజకవర్గంలో తక్కువ ఆదాయంతో నడుస్తున్న దేవాలయాలకు ఆర్థిక తోడ్పాటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలించింది. తొలివిడతగా నియోజకవర్గంలోని 7 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం క్రింద నెలకు 10 వేల రూపాయలను మంజూరు చేస్తూ దేవదాయ ధర్మదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా దేవాలయాలలో ప్రతిరోజు ధూపదీప నైవేద్య కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తూ, సేవలు చేస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఉద్దేశించి ఈ నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి దేవాలయం (కురుడు) , శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (తిలారు), శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరిదాశపురం), శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం (డీఎల్ పురం), శ్రీ ఉమాకౌలి రామలింగేశ్వర స్వామి దేవాలయం (బోరభద్ర), శ్రీ భమరాంభిక మల్లిఖార్జున స్వామి దేవాలయం (సనివాడ), శ్రీ ఉమా సహిత నీలకంఠేశ్వర స్వామి దేవాలయం (నందిగామ) దేవాలయాలకు నెలకు 10 వేల రూపాయలు అందనున్నాయి.

**నీలకంఠేశ్వర దేవాలయ అభివృద్ధికి 50 లక్షలు మంజూరు**

కోటబొమ్మాళి మండలం, నిమ్మాడ గ్రామంలోని శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ఆలయ పునరుద్ధరణ పనుల నిమిత్తం సర్వశ్రేయోనిధి నుండి 50 లక్షల రూపాయలను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంజూరు చేశారు. ఆలయ నిర్మాణంలో అధికారులకు తగిన సూచనలను, సలహాలు ఇస్తూ త్వరితగతిన పుననిర్మాణం పూర్తయ్యేలా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడుని కోరారు. దేవాలయాలకు ఆర్థిక తోడ్పాటును ఇవ్వడం, ఆలయ పుననిర్మాణంకు నగదును మంజూరు చేయడం పట్ల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. పురాతన కాలం నుండి ఈ దేవాలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధి ధ్యేయంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# డెంగీ నియంత్రణ లో విద్యార్థుల పాత్ర కీలకం

మదనపల్లి

డెంగీ జ్వరాల నియంత్రణ లో విద్యార్థుల పాత్ర కీలకం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు సబ్ యూనిట్ అధికారి కళీలుల్ళాఖాన్ లు అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలమేరకు మదనపల్లి అర్బన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన దొంతి వీధి, త్యాగరాజా వీధి లోని కాలనీ గేట్ సొసైటీ కాలనీ లోని నెహ్రూ మునిసిపల్ పాఠశాల మరియు దకిని పేట లోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డెంగీ మాసోత్సవాలు సందర్భంగా డెంగీ జ్వరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం, రోజూ సాయంత్రం వేళ ఇళ్ల లో పచ్చి వేపాకు పొగ వేయడం, సాయంత్రం వేళ ఇళ్ల లో లైట్స్ వేసినపుడు తలుపులు, కిటికీలు ఒక అర గంట మూసివేయడం, దోమతేరలు వాడటం, కిటికీలకు మెష్ కొట్టించుకోవడం, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాలువలలో చెత్త వేయకుండా చూసుకోవడం వంటి ఖర్చు లేనటువంటి జాగ్రత్తలు పాటించడం వల్ల దోమల పెరుగుదలను నియంత్రణ చేసి తద్వారా జ్వరాల వ్యాప్తిని కట్టడి చేయవచ్చాన్నారు. ఇందుకోసం విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరం అన్నారు.జ్వరాలు వచ్చిన యెడల ప్రజలు ఆర్. ఎమ్. పి లు, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా దగ్గరలోని హెల్త్ వెలనెస్ సెంటర్ లేదా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా జిల్లా అస్పత్రికి వెళ్లాలని అన్నారు.విద్యార్థులు సాయంత్రం ఇంటికి వెళ్లి ఇక్కడ డెంగీ పై విన్న



సమాచారం వారి తల్లితండ్రులకు చెప్పి దోమలు ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులు నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని అభినందించారు.సబ్ యూనిట్ అధికారి కళీలుళ్ళకాన్ మాట్లాడుచు డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు మరియు టైఫాయిడ్ జ్వరాలకు సంబందించిన రక్త పరీక్షలు అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేస్తారణి, వ్యాధి నిర్ధారణ ఐతే ఉచితంగా మందులు ఇవ్వడం తో పాటుగా వారి ఏరియా లలో దోమల పెరుగుదల నివారణ,నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్. ఎమ్ లు షాజహాన్, శీనప్ప, ఉపాధ్యాయ బృందం , ఏ. ఎన్. ఎమ్ లీలావతి ఆశాకార్యకర్తలు దీప, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి సాధిస్తోందని

## టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు

అవనిగడ్డ::ఎల్లో సింగం న్యూస్

సోమవారం సాయంత్రం అవనిగడ్డ మండలం రామకోటిపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిట్టిబాబు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అవనిగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# జులై 26-27 న అశ్వారావుపేటలో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం 21 జులై( ఎల్లో సింగం ప్రతినిధి :

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయండి2025 జులై 26,27 తేదీలు శ్రీ శ్రీ కళ్యాణ వేదిక- అశ్వరావుపేట లో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి %ంఎ% సాబిర్ పాషా మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించింది. వందేళ్ల సుధీర్గ పోరాటల చరిత్ర కలిగి ఈ దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైనా పాత్రను సిపిఐ నిర్వహిస్తుంది.దేశ జాతియోధ్యమా పోరాటంలో విరోచితమైనా పాత్రను భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగున్నర వేల మంది అమరుల ప్రాణత్యాగంతో తెలంగాణను భరత్ లో విలీనం చేసిన చరిత్ర సిపిఐది. ఒక్క తెలంగాణలోనే నాటి సాయుధ పోరాటంలో తర్వాత పోడు, ప్రభుత్వ బంచారాయి భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐదే ప్రధాన పాత్ర. ఆధునిక భారతదేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర వహించింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలు చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా అశ్వరావుపేట - శ్రీశ్రీ కళ్యాణ వేదిక కా మియా జానీ నగర్, కా పోటు ప్రసాద్ కా" బందెల నర్సయ్య, కా " ఏపూరి బ్రహ్మం, కా యార్లగడ్డ భాస్కరరావు మెమోరియల్ హాల్ )



నందు 2025 జూలై 26, 27 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడమైనది. నూతన జిల్లా ఏర్పడిన ఈ పదేళ్ల కాలంలో సిపిఐ ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాల నిర్వహించింది భూమి సమస్య ప్రధానంగా ఉన్న ఈ జిల్లాల్లో గిరిజన, గిరిజ నేతర పేదల చేతుల్లో ఉన్న భూములకు భద్రత కావాలని, పోడు సాగు చేసుకుంటున్న పేదలకు పత్రాల ఇవ్వాలని వేలాది మందిని సమీకరించింది. మిలిటెంట్ పోరాలు నిర్వహించింది. ఈ జిల్లా సాగునీటి రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికయుతమైన పోరాటాలు చేసిన దశాబ్దాల చరిత్ర సిపిఐది. సాగునీటి కోసం జిల్లా రైతాంగం పడుతున్న ఇబ్బందులకు గుర్తించి గోదావరి జలాలను ఈ జిల్లా కు మళ్ళీచడం ద్వారా ఈ ప్రాంత భూములను సస్యశ్యామలం చేసేందుకు సిపిఐ నిరంతరం కృషి చేస్తుంది. సింగరేణి, కేటీపీఎస్, బిపిఎల్, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎండిసి, నవభారత్ తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్యవర్గానికి అండగా నిలిచింది. వారి హక్కుల సాధనలో, పరిశ్రమ పురోగతిలో సిపిఐ తన ప్రజా సంఘాలు ఎనలేని కృషిని కొనసాగుస్తున్నాయి. జిల్లాలో లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గాన్ని, వ్యవసాయ కార్మికులను, రైతులను, యువజన, విద్యార్థి, సమర శీల పోరాటాలను ఈ జిల్లాలో సిపిఐ నిర్వహిస్తోంది. భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం, సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం 2025 జూలై 26 27 తేదీలలో అశ్వరావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుంది. అశ్వరావుపేట ప్రాంతం ప్రజా పోరాటాలకు, భూ పోరాటాలకు, ప్రగతిశీలా భవాలకు పెట్టింది పేరు. జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రతినిధులకు స్వాగతం పలికి మహాసభల జయప్రదానికి మనసారా చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపినారు

ఈ ప్రెస్ మీట్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి సలీం. నరాటి ప్రసాద్.జిల్లా నాయకులు జి రామకృష్ణ, విజయ్, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు

# అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో " ఏక్ పేడ్ మాకేనామ్ " కార్యక్రమం




అవనిగడ్డ. ఎల్లో సింగం 21/జులై

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో భాగంగా " ఏక్ పెడ్ మాకే నామ్ " కార్యక్రమం జరిగింది .గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు " తల్లికి వందనం" పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో అనేక చోట్ల ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతున్నాది ఈ సందర్భంగా మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో సోమవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో " ఏక్ పెడ్ మాకే నామ్ " తల్లికి తల్లిపేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది . ముందుగాఅవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో " ఏక్ పెడ్ మాకే నామ్ " తల్లికి తల్లిపేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది . ముందుగా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిసిపాల్ డి. ఉమా రాణీ విద్యార్థులకు నాలెడ్జ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది , అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ ప్రతిజ్ఞను విద్యార్థులతో చదివించడం జరిగింది.ఇ కార్యక్రమం కళాశాల స్టాప్.ఎ. వరలక్ష్మి. డి. రాజ్యలక్ష్మి. టి. నరసింహారావు ఆకూరి శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కోటలో చెరువులు స్వాహా...!

- మాయమవుతున్న చెరువులు, కుంటలు
- పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయితీ, సచివాలయ అధికారులు

ఎస్.కోట:

విజయనగరం జిల్లా ఎస్ కోటలో చెరువులు, కుంటలు మాయమవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా శృంగవరపుకోట నియోజకవర్గంలోని పలు మండలాల్లో చెరువులు ఆక్రమణకు గురవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా జామి మండలం గొడుకొమ్ము గ్రామం చెరువుల్లో, కుంటల్లో వరి చేను, మామిడి తోట, నీలగిరి, ఎర్రచందనం పంటలతో పాటు లేఅవుట్ లు వేయటం జరుగుతోంది. చెరువులను ఆక్రమించి కొంతమంది కబ్జాదారులు చెరువుల్లో ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు పండించు కుంటున్నారు. నీరు ప్రవహించే కాలువలకు అడ్డు కట్టు వేసుకుంటూ, యంత్రాలతో వర్షపు నీరు చెరువులోకి వచ్చే ప్రధాన కాలువలలును పూడ్చేస్తున్నారు. ఆ పై అలుగులు కట్టలు తెంపి, ఎత్తు అయిన కట్నం తక్కువగా నిర్మించి వర్షపు నీరు చెరువుల్లో కుంటల్లో నిలవకుండా ఉండేందుకు సర్వ ప్రయత్నాలు కొంతమంది స్వార్థపరులు చేస్తున్నారు. చెరువు తట్టు భూములను, చెరువులను ఆక్రమించుకొని పంటలు పండించుకుంటున్నారు. ఇదే జరిగితే రాబోవు రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి నీరు లేక రైతులు, చివరకు పక్షులు తీవ్ర ఇబ్బందులకు గురు కావలసి వస్తుందని పలువురు రైతులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుకొమ్మ గ్రామంలో దాదాపు ఆరు లేదా ఏడు చెరువులు ఉండగా దాదాపు అన్ని ఆక్రమణకు గురయ్యాయి . చెరువు టట్టు భూములులో చిరువ్యాపారలు పేరుతో శాశ్వత కట్టడాలు నిర్మించి భూముల ఆక్రమిస్తున్నప్పటికీ ఏమి పట్టనట్టుగా అటు ఇరిగేషన్, రెవెన్యూ, గ్రామపంచాయతీ, సచివాలయం అధికారులు పత్తా లేకుండా పోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరో పక్కన ఇరిగేషన్ అధికారుల చిరునామా ఎక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు పత్రిక లో వార్తలు ప్రచురితమవుతున్నప్పటికి ధృతరాష్ట్రుని వలె చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆస్తులను భూములను కాపాడవలసిందిగా అని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా



ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోపక్క విచ్చలవిడిగా చెరువులో మట్టిని తరలిస్తున్న పట్టి%శీ%చుకున్న నాధుడే కరువయ్యాడని ఏది ఏమైనా ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన అధికారులు పత్తా లేకుండా పోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ సెలవు పూట మట్టి తోలుకోమని ఆదేశాలిస్తున్నట్టు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చెరువుగట్టులు పై ఎలక్ట్రికల్ మీటర్లు ఇచ్చారని వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి చెరువులను కుంటలను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని కాపాడాలని ఆర్థిక విశ్లేషకులు మేధావులు ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎప్పుడు మర్చిపోదు

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన పాల్వంచ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జూలై 21 (ఎల్లో సింగం ప్రతినిధి

టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నాగా సీతారాములు నియామకం ద్వారా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎన్నడు మర్చిపోదని మరోసారి రుజువు చేసినట్టు అయిందని పాల్వంచ కాంగ్రెస్ నాయకులు అన్నారు. పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావుపాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో నాగా సీతారాములును పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం హర్షించతగ్గ విషయమని, అప్పగించడం హర్షించతగ్గ విషయమని, 30 సంవత్సరాలనుండి పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న నాగా సీతారాములుకు పదవీ రావడం ఆనందంగా ఉందని తెలిపారు. కష్టపడే వారికి పదవులు రావడం ఎంతో సంతోషకరమని చెప్పారు. అన్ని వేళల కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా ఉండే నాగా సీతారాములు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.



# ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం





ఉమ్మడి కర్నూలు జిల్లా కర్నూలు జులై 21 ఎల్లో సింగం
ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేసిన బిట్స్ కాలేజీ యాజమాన్యం అభినందనీయమని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం బిట్స్ కాలేజీ లో చదువుచున్న విద్యార్థిని వెన్నెల బెంగుళూరులోని స్టవ్ క్రాఫ్ట్ కంపెనీలో ఇంటర్నిషిష్ కు చేరడం జరిగింది. కంపెనీ విధుల్లో వున్న వెన్నెల అకస్మాత్తుగా ప్రమాదానికి గురై తన కుడి చేతి యొక్క మూడు వేళ్ళు కట్ అయ్యాయి. బిట్స్ కాలేజీ యాజమాన్యం ఇంటర్నిషిష్ కు పంపే విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోలేదని ప్రమాదానికి గురైన విద్యార్థిని వెన్నెల తల్లిదండ్రులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక, %వీరా%, జైభీమ్ ఆర్మీ లు కలసి చిన్నటేకూర్ నందు గల బిట్స్ కాలేజీ ముందు 15.7.2025 వ తేదీన ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం కాలేజీ యాజమాన్యం మహిళా ఐక్య వేదిక, %వీరా%, జైభీమ్ ఆర్మీ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి విద్యార్థిని వెన్నెలకు న్యాయం చేస్తామని తెలిపారు. సంఘాల డిమాండ్ల ప్రకారం విద్యార్థిని వెన్నెలకు 7,50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని, విద్యార్థిని వెన్నెలకు ఇంటర్నిషిష్ కు వెళ్ళిన కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని విద్యార్థిని వెన్నెలకు సర్జరీ చేయించి చికిత్స ఖర్చు బిట్స్ కాలేజీ యాజమాన్యం పెట్టుకుంటామనిబిట్స్ కాలేజీ లో చదువు పూర్తి చేసేవరకు విద్యార్థిని వెన్నెల నుండి ఏలాంటి ఫీజులు వసూలు చేయమని ఒప్పందం. పై డిమాండ్లు అన్నింటిని ఒప్పుకుని ఈ దినం మొదటి దఫాలుగా 2,50,000 రూపాయల చెక్కును వెన్నెల కు అందించిన బిట్స్ కాలేజీ యాజమాన్యం. విద్యార్థిని వెన్నెల ప్రమాద సంఘటన పట్ల సానుకూలంగా స్పందించిన బిట్స్ కాలేజీ యాజమాన్యం వారికి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక అభినందనలు తెలిపారు.

# “కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జూలై 21( ఎల్లో సింగం ప్రతినిధి :
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం గారు కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ ఉమాయిన్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం పర్సనల్ జి.వి. మోహన్ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, డిజిఎం ఐఈడి ఎన్. యోహన్, డిజిఎం ఈ %ఆ% ఎం ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, డివైఎస్ఈ సివిల్ అచ్యుతరామయ్య, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, అధికారులు డి కావ్య, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇది డంపింగ్ యార్డ్ అనుకుంటున్నారా అయితే పొరపాటే రామానగరం 12వ వార్డు లోని ఒక రోడ్డు

## ఇటీవల కాలంలోనే కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డు వేశారు





చల్లపల్లి:::జులై 21::ఎల్లో సింగం న్యూస్
గవర్నమెంట్ సొమ్ము పోతే నాకేంటి గ్రామ ప్రజలు చిన్న పిల్లలు సైతం ఇబ్బందులు పడి రోగాలు పాలు అయితే నాకేంటి ఈ మురుగునీరు గాజు సీసాలు బాటిల్స్ వాళ్ల కాళ్ళకి గుచ్చుకుని గాయాలు అయితే నాకేంటి . అంటూ రెచ్చిపోయి అహంకారం చూపించి మహిళలను చూడకుండా ఇష్టం వచ్చినట్టు నోరు పారేసుకు ని ఇష్టరాజ్యంగా ప్రహరీ గోడలు బద్దలు కొట్టుకుంటూ ఇరుకు సందులో పెద్ద మిషన్లు పెట్టి అతను పని చేసుకుంటూ వెళ్ళాడుఆరో నెంబరు కాలువ మైలుజవాను వికృతి చేష్టలుఇప్పటికైనా పై అధికారులు అతని నోరు పై తాళం వేస్తారో లేదో చూడాలిఈ పని జరిగే మూడు రోజులు అవుతున్న పట్టించుకోని శానిటరీ ఇన్స్పెక్టర్ పంచాయతీ వారు 12వ వార్డులో గ్రామ ప్రజలు చేసుకున్న పాపము అనుకుంటా...గవర్నమెంట్ వారికి ఇంటి పన్నులు వగైరా బిల్లులు చెల్లించకుండా అక్రమంగా నివసిస్తున్నారని బాధపడుతున్నట్లు ఉన్నారు పంచాయతీ వారు చిన్నపిల్లల సైతం స్కూలుకి వెళ్లాలంటే రోడ్డు మీదకు రావాలంటే భయపడుతున్నారు మురుగు కంపుతో ఇంకా ఎన్ని రోజులు పడుతుందో అది క్లియర్ చేయడానికి ఎదురు చూడాల్సిన అవసరం ఉంది....

# సుపరిపాలన లో తొలి అడుగు

విజయనగరం :జులై 21::ఎల్లో సింగం న్యూస్



సుపరి పాలన లో తొలి అడుగు ”లో భాగంగా ఈరోజు 21వ తేది అనగా సోమవారం నాడు మన 41 వడివిజన్ చాకలి వీధి లో ఇంటింటికి వెళ్లి, సంవత్సరం కాలంలో మన ప్రభుత్వం వచ్చి చేసిన అభివృద్ధి కార్యక్రమలను ప్రజలుకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ), క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలీ (మను ) డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంఠరాజు , మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరువ్వడం జరిగింది.

# మండల సేర్వేయర్ పై చర్యలు తీసుకోండి

## డోన్ మండల సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలి: బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుకొత్తకాపు హేమ సుందర్ రెడ్డి.



ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ జులై 21 ఎల్లో సింగం
డోన్ మండల సర్వేయర్ గా పనిచేస్తున్న జగదీష్ గత ప్రభుత్వం లో ఎంతో విలువ అయిన ప్రభుత్వ భూము లను లంచాలు తీసుకోని అప్పనంగా వైసీపీ నాయకుల కు కట్టబెట్టారు అని మండలంలో అనేక అక్రమాలకు పాల్పడుతూ ఎవరు డబ్బులు ఇస్తే వారికి సర్వే రిపోర్ట్ అనుకూలంగా ఇస్తూ రైతులను నాశనం చేస్తున్న అవినీతి సర్వేయర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో కూడా ఈయన అవినీతి అక్రమాలపై దీని నందు విచారణ జరిపారు. అది కూడా బేస్ చూసుకొని వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని త్వరగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ఆర్డిఓ, ఎంఆర్ఓ కి ఫోన్ చేసి వెంటనే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్మీ రామయ్య, రామచంద్ర నాయుడు, దామోదర్ నాయుడు, %ఎఖ% నాయుడు ముదిరాజ్, లక్ష్మీనారాయణ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు



ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ జులై 21 ఎల్లో సింగం
నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుపివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు, జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడుఆధ్వర్యంలో సోమవారం ఆరబోలు వీరేశ్ బాబు మీద నమ్మకంతో నంద్యాలజిల్లా ఐటి కన్వీనర్ గా బాధ్యతలు ఇవ్వడం జరిగినది. అలాగే భారతీయ జనతా పార్టీ నాకు ఇచ్చిన పదవిని నేను సమయస్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్తానని మనవి చేస్తున్నాను అలాగే నంద్యాల జిల్లా నూతన కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములునంద్యాల జిల్లా ఐటి కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు తెలిపారు.

# ప్రగతి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## సుపరిపాలన లో భాగంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్





**రంపచోడవరం జులై 21(ఎల్లో సింగం ప్రతినిధి):**
నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు కూటమి పార్టీల శ్రేణులతో కలిసి మధ్యాహ్నం 3 గంటలకు జడ్డంగీ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన ' బహుళ ప్రయోజన సౌకర్య గోదాం " (సొసైటీ వారిచే నిర్మించబడిన గోడౌన్ )ప్రారంబించారు మరియు ఫెర్టిలైజర్ అమ్మకాలు ప్రారంబించారు. అదేవిధంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సుపరిపాలన తొలి అడుగు సంబంధించిన కరపత్రాల తో డోర్ టూ డోర్ తిరిగి పథకాల పై ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకొని గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇది "సుపరిపాలన తో కూటమి ప్రభుత్వం సూపర్ పాలన కూడా అని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు నాయుడు గారి సంకల్పాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణరావు, గొల్లపూడి పెద్దిరాజు, గణజాల తాతారావ్, ముప్పన కేశవ, వాసంశెట్టి గంగాధర్, కాళ్లకూరి సత్యసుందరరావు, కంఠపురెడ్డి వీరబాబు,చెక్కా పండుబాబు, గట్టి మాణిక్యం,చవలా కుమార్ బాబు, ముప్పన మోహన్, రేలంగి శ్రీను, చెక్కా లోవరాజు, షేక్ బాజీ, వెచ్చం వీరబాబు, టేకు నూకరాజు,సాగి చిన్నమ్ములు, బత్తుల లక్ష్మి, పూజారి సత్యవతి, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, గూడెం శ్రీను గూడెం గోపాలకృష్ణ,,గంగిరెడ్ల బుజ్జి, ఉగ్గిన సత్తిబాబు, అన్నిక వెంకటలక్ష్మి, తెడ్ల లక్ష్మి, కోపూరి గంగాధర్, గిమ్ముల పెంటయ్య, మొండెం రాజబాబు, పోసిన బుజ్జి మరియు కూటమి నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ రద్దు అయినా జిఓ నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుంది: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**రంపచోడవరం జూలై 21 (ఎల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో జీవో నెం.3పై రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు మేలు జరుగుతుందని గతంలో జీవో నెం. 275 ను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమని ప్రత్యేకంగా గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం జిఓ నెంబర్.3 తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టీడీపి ప్రభుత్వానిదని వైసీపీ ప్రభుత్వం జీవో నెం.3 పై కనీసం సుప్రీం కోర్ట్ కి వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ ఎన్నడూ లేని విధంగా జీవో నెం.3పై కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం జీవో నెం.3 పై వర్క్ షాప్ పెట్టి గిరిజనుల మనో భావాలను గౌరవించ్చిందని రద్దు అయినా జిఓ నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆశభావం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,టీడీపీ నాయకులు బుక్క జగదీశ్, కిల్లో లైకోన్,రాజు తదితరులు పాల్గొన్నారు

## పూసపాటి అశోక్ గజపతి రాజుని కలిసిన డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున



**విజయనగరం ::: ఎలా సింగం న్యూస్**
ఇటీవలే గోవా గవర్నర్ గా నియమితులైన పెద్దలు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజులిగారిని ఈ రోజు ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు%ు% డీసీసీబీ చైర్మన్ లిశ్రీ కిమిడి నాగార్జున

## పూసపాటి అశోక్ గజపతి రాజుని కలిసిన వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్



**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**
నూతనంగా గోవా గవర్నర్ గా నియమితులైన సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పెద్దలు, గౌరవనీయులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని విజయనగరం వారి నివాసంలో శాలువ కప్పి పుష్ప గుచ్ఛముతో సత్కరించిన వి ఎం ఆర్ డి ఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ .అనంతరం ఇటీవలవి ఎం ఆర్ డి ఏచేపట్టిన బృహత్తర ప్రణాళిక పై వారు పలు సూచనలు చేశారు. తదుపరి విజయనగరంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మరియు స్థానిక శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు గారు కలసి చర్చించారు.

# ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం

## ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య



**చీరాల**
చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ డైరెక్టర్లుగా ఎన్నికైన నూతన పాలకవర్గంచే చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య యాదవ్ గారు ప్రమాణాస్వికరం చేయించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కౌతవరపు జనార్దన్ తో పాటు వైస్ చైర్మన్ డైరెక్టర్స్ ను శాలువాలతో సన్మానించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు అందరికీ నా శుభాకాంక్షలు.చైర్మన్ గారి నాయకత్వం లోని పాలకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నాను. రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నాం. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతే.కంప్యూటర్లు, రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నాం. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతే.కంప్యూటర్లు, కార్లు ఆకలి తీర్చవు, రైతు పండించిన పంటలే మన కడుపు నింపేది.అలాంటి రైతుకు సేవ చేసే అదృష్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు దక్కింది.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ఇక్కడ సౌకర్యాలు ఉండాలి.తద్వారా మీకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. రైతుల సంతోషమే మనందరికీ కావల్సింది. ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడలో జరిగిన అండర్ 11స్కేటింగ్ ఏ పి స్టేట్ రోల్ బాల్ ఛాంపియన్ షిప్ లో ఫస్ట్ ప్రైజ్ గోల్డ్ కప్ కొట్టిన గుంటూరు జట్టు



**కాకినాడ**
కాకినాడలో జరిగిన అండర్ 11స్కేటింగ్ ఏ పి స్టేట్ రోల్ బాల్ ఛాంపియన్ షిప్ లో ఫస్ట్ ప్రైజ్ గోల్డ్ కప్ కొట్టిన గుంటూరు జట్టు.. స్కేటింగ్ రోల్ బాల్ క్రీడా లో గోల్ కీపర్ గా రాణించిన మందలపు ప్రియాన్షీ ఆరాధ్య.... రెండు గోల్స్ గోల్ కోర్టు లో పడకుండా ఆపిన ఆరాధ్య!

# పేద విద్యార్థుల భవితకు సోపానాలు -సాంఘిక సంక్షేమ వసతి గృహాలు

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**- పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల,

పేద విద్యార్థుల భవితకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని.. వసతి గృహం లోని బాలికలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి వర్యులు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం 1%డ%2 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఎన్ని గదులు ఉన్నాయి, ఒక్కొక్క గదిలో ఎంతమంది బాలికలు ఉన్నారు, ఏయే తరగతి వారు వసతిగృహంలో ఉన్నారు, గదులన్నీ శుభ్రంగా ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా, వంటగది, వంట పాత్రలు శుభ్రం చేసే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా, లేదా, వాటి నిర్వహణ, ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న వేళలు, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ%శా% రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకొని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%శా% పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద వినియోగం సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకుంటూ వసతి గృహాల్లో ఉంటే ఎలాంటి ఖర్చులు లేకుండా నాణ్యమైన విద్య, భోజనంతో కూడిన సౌకర్యాలు లభిస్తాయన్నారు. అనంతరం వసతి గృహంలోని బాలికలతో కలిసి మంత్రివర్యులు, కలెక్టర్ భోజనం చేసి ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతి గృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి లో వైసిపి అరాచకం పై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం

మదనపల్లి జూలై 21/ఎల్లో సింగం

వైసీపీ నాయకుడు రమేష్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలు పై సోమవారం మదనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు మీడియా సమావేశం.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై వైసీపీ నాయకుడు రమేష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు పై స్పందించి ఘాటుగా సమాధానం ఇచ్చిన రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరి తంబళ్లపల్లె పరిశీలకులు మల్లికార్జున నాయుడు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ జంగాల శివరామ్, 1,2 వ ఆర్టీసీ డిపో అధ్యక్షులు నాగూరు వలి ( %ంష్ట్రశీషశీటట% సీనా) జనసేన చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, నాగరాజు, అర్జున, రామ్మోహన, గోపాలకృష్ణ, నాగవేణి, పద్దు,



తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఉమేష్ బోనాల, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్ , బండి అమర బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు

## మదనపల్లి 1,2వ ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు గా ఎన్నుకొన్న నాగూర్ వలి గారిని సన్మానించి అభినందనలు తెలిపిన రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరి,



మదనపల్లి

మదనపల్లి 1,2వ ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు గా ఎన్నుకొన్న నాగూర్ వలి గారిని సన్మానించి అభినందనలు తెలిపిన రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరి, తంబళ్లపల్లె పరిశీలకులు మల్లికార్జున నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు గారు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ జంగాల శివరామ్, జనసేన చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉమేష్ బోనాల తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, అమర బండి, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ మరియు కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న రివైజ్డ్ పిటిషన్ పరిష్కరించాలని వినతి

## - ఎండోమెంట్ ట్రిబ్యునల్ పర్యవేక్షకులు మల్లికార్జున్ రెడ్డికి వినతి

తిరుపతి జూలై 21/ఎల్లో సింగం

తిరుపతి తీర్థకట్ట వీధిలో శ్రీ కందాళ్ల గోవిందా చార్యులు ట్రస్ట్ స్థలాన్ని లీజుకు తీసుకున్న లేట్ కందమూరు పద్మావతి భర్త విశ్రాంత ఆచార్యులు కందమూరు శేషయ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఇదివరకే పెండింగ్లో ఉన్న రివైజ్డ్ పిటిషన్ను పరిష్కరించాలని సోమవారం ఎండోమెంట్ రీజనల్ జాయింట్ కమిషనర్ ను కలిసి అభ్యర్థించడానికి వెళ్లగా ఆయన లేకపోవడంతో పర్యవేక్షకులు మల్లికార్జున రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని, హై కోర్టు ఆర్డర్ ను అందచేశారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కందమూరు ప్రదీప్, కౌన్సిల్ గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు హైకోర్టు రిట్ ఆర్డర్ ను అందజేసి అభ్యర్థించారు. పర్యవేక్షకులు సంబంధిత ఈవోను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకుని మూడు వారాల్లోగా హైకోర్టు ఆర్డర్ ను అమలు చేస్తామని తెలియజేశారు.







కుప్పం ఎల్లో సింగం 21 జులై

కుప్పం మండలం గోనుగూరు పంచాయతీ లో శ్రీ శివగిరి బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడికృతిక జాతర లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ చైర్మన్, గౌరవ శ్రీ శ్రీకాంత్ లిలి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ విస్తరణ కమిటీ చైర్మన్, కడ పొలిటికల్ కమిటీ సభ్యులు, డాక్టర్ సురేష్ బాబు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

## - బి ఎల్ ఓ లకు శిక్షణ

తిరుపతి జూలై 21/ఎల్లో సింగం

తిరుపతి నియోజకవర్గలోని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు సోమవారం బి ఎల్ ఓ లతో ఎం ఆర్ ఓ సురేష్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ ఓ మాట్లాడుతూ నగరంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 90 పోలింగ్ కేంద్రాల్లో 1200 కు పైన ఓటర్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు కంటే ఎక్కువ ఉంటే సమీపంలోనే మరో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాల వివరాలు అందరూ పరిశీలించి అభిప్రాయం తెలపాలన్నారు. ఒకే కుటుంబంలోని వారి ఓట్లు ఒకే కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల



ప్రతినిధుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో

**-తప్పు చేసిన వారి విషయంలో చట్టం తన పని తాను చేస్తుంది**

**-లిక్కర్ స్కాం దోషులెంతటి వారైనా చర్యలు తప్పవు**

**-వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



ఒంగోలు, :
నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని 36వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. స్థానిక వెంకటేశ్వర కాలనీలో రూ.4.80 కోట్లతో నిర్మించిన 3311 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు, రూ.10.50 కోట్లతో చేపట్టబోయే ఆర్డీఎస్ఎస్ పనులకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ%ి% వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజలను మోసం చేసి, వారి ప్రాణాలు గాల్లో కలిసేలా చేశారని విమర్శించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్నిలూటీ చేశారని మండి పడ్డారు. లిక్కర్ స్కాం దోషులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నష్టం కలిగించిన బాధ్యులందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ కూడా తప్పించుకోలేరని మంత్రి గొట్టిపాటి వివరించారు.వ్యాపార, పారిశ్రామి క సంస్థల అవసరాల కోసమే స్మార్ట్ మీటర్ల ను బిగిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించేది లేదని తేల్చి చెప్పారు. స్మార్ట్ మీటర్ బిగింపుతో అధిక బిల్లులు వస్తున్నాయనే ప్రచారాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కొట్టిపారేశారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైతే.. ప్రభుత్వం బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. అస్తవ్యస్తమైన విద్యుత్ శాఖను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాడిలో పెడుతున్నామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు.వైసీపీ నేతలు విద్యా వ్యవస్థలోనూ రాజకీయాలకు పాల్పడి భ్రష్టు పట్టించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేస్తూ నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు. నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు.మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే రోజు తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.10,000 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. నాణ్యమైన యూనిఫామ్ లు, పుస్తకాలు, బ్యాగులు విద్యార్థులందరికీ సరఫరా చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాజకీయలకు, నాయకులకు సంబంధం లేకుండా విద్యార్థులకు విద్యను మాత్రమే అందించే లక్ష్యంతో వారికి సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీ.ఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటిడిఏ గ్రీవేన్స్ కి 95 వినతిలు

సీతంపేట జూలై 21(ఎల్లో సింగం)
జనదీపిక,సీతంపేట : సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్నిసోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపైవినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 95 మంది వినతి పత్రాలనుసమర్పించారు. సీతంపేట మండలం పులిపుట్టి పంచాయతీ కొత్తగూడ గ్రామానికిచెందిన సవర ప్రశాంత్ కుమార్ తనకు అటవీ పట్టా మంజూరుచేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట ఐటిఐ కళాశాలలోడ్రెస్ మేకింగ్ శిక్షణ పొందిన సంధ్యారాణి,అనిత, అశ్వినిలు తమకు కుట్టు మిషన్మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పులిగుమ్మి గ్రామానికి చెందిన కూరంగికూర్మారావు తనకు డైరీఫామ్ లోన్ మంజూరుచేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం సిరికొండ ఒబ్బంగిగ్రామానికి చెందిన ఊర్లక శారద ఆశా వర్కర్పోస్ట్ ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.మందస మండలం కొండలోగామ్ గ్రామానికిచెందిన సవర దీనబంధు ఆశ్రమ పాఠశాలలోఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రంసమర్పించారు. కొరమ గ్రామానికి చెందినబిడ్డక రాములు నా భూమిని సర్వే చేసి పట్టామంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. హిరమండలం మండలం జన్నదుగూడగ్రామానికి చెందిన సవర వరుణ్ వికలాంగులపింఛన్ మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. వాబ గ్రామానికి చెందిన సవరశంకరరావు నా భూమి ఆక్రమించిన



వారిపైచర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. సోమగండి గ్రామానికి చెందిన నిమ్మకరామారావు వ్యవసాయ పొలానికి విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని వినతిపత్రంసమర్పించారు. కుసుమూరు గ్రామానికి చెందినకొండగొర్రి నారాయణ పేపర్ ప్లేట్స్ మిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. భామిని మండలం బంద్రసింగి గ్రామానికి చెందిన ఆరిక జమ్మయ్య పసుపు బాయిలర్యంత్రం మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏఏపీవో జి చిన్న బాబు ఈ కుమార్ డిడిఅన్నదొర డిప్యూటీ డిఇఓ రామ్మోహన్రావుఉపాధి హామీ ఏపిడి శ్రీహరి రావు వెలుగు ఏపిడిసన్యాసిరావు పీహెచ్ గణేష్ ఇతర అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ముద్దుబిడ్డ కుప్పం మండల ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ కి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు



కుప్పం: 21/ఎల్లో సింగం)
కుప్పం మండలం మల్లనూరు వాల్మీకి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ కుప్పం మండల ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ కి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు మండలంలోని ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి దృష్టికి వచ్చిన సమస్యల పట్ల తక్షణం అధికారులతో అన్ని విధాలుగా వారికి తగిన అవసరాలను వారికి అందేలా చేస్తూ ప్రతి కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొంటూ తనకంటూ గుర్తింపు తెచ్చుకు నారు తమ వాల్మీకి సంఘం పోరాటానికి ప్రతినిత్యం శ్రమిస్తూ వాల్మీకుల కు అన్ని విధాలుగా ముందుకు సాగుతూ తమ వాల్మీకి సంఘం కమిటీ వారితో ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొంటూ వారికి తగ్గ సూచనలను ఇస్తూ మండల ఇన్చార్జికి ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాము

# విఎస్ అచ్యుతానందన్ కు సిపిఎం నివాళి!



తిరుపతి జూలై 21/ఎల్లో సింగం
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ జూలై 21, 2025 న తిరువనంతపురంలో మృతి చెందారు. దేశ రాజకీయాలలో విలక్షణమైన చరిత్రను సృష్టించిన ఈ మహానాయకుడి మరణం సందర్భంగా సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ కార్యాలయం లో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూః విఎస్ అచ్యుతానందన్ గారు జీవితం మొత్తం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కుల కోసం గడిపారని, కేరళ ముఖ్యమంత్రిగా, శాసనసభాపక్ష నాయకుడిగా, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఆయన పోషించిన పాత్ర ప్రజాస్వామ్య పరిరక్షణలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా తన చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండటాన్ని పార్టీ కార్యకర్తలకు ఆదర్శం గా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు టి. సుబ్రమణ్యం, జి. బాల సుబ్రమణ్యం,ఎస్ జయచంద్ర,సాయిలక్ష్మి, మాధవ్, రవి,రెడ్డెప్ప, బుజ్జి, మునిరాజ,అక్బర్, తదితరులు పాల్గొన్నారు.టి సుబ్రమణ్యం సిపిఎం జిల్లా

## పులివర్తి లక్ష్మీ భారతి ప్రముఖుల నివాళులు...

### ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించిన పలువురు రాజకీయ నేతలు...



పాకాల జూలై 21/ఎల్లో సింగం
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి నివాళులర్పించేందుకు పలువురు ప్రముఖులు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లె గ్రామానికి విచ్చేశారు.
ఈ సందర్భంగా ఫార్మర్ యూనియన్ మినిస్టర్, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి,ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, ప్రజా ప్రతినిధులు లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, పులివర్తి నాని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ప్రజలే శక్తి.. అభివృద్ధే ధ్యేయం

**- చంద్రబాబు అనుభవమే ఆంధ్రప్రదేశ్ అదృష్టం**

**- సూపర్ సిక్స్ పథకాలతో మారిన ప్రజల జీవితాలు**

**- వైసీపీ పాలనపై మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు**





పెందుర్తి ఎల్లో సింగం ప్రతినిధి :

పెందుర్తి మండలం గుర్రంపాలెం గ్రామంలో పెందుర్తి తెదేపా ఇంచార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగు దేశం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి తెదేపా వర్గీయులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించి ప్రజలకు అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు పొందుపరిచిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా... లేదా అని అడిగి వివరంగా తెలుసుకోగా ప్రతి ఒక్కరూ తమకు పథకాలు ద్వారా లబ్ది చేకూరిందని, కూటమి పాలనతో మా బ్రతుకులు మారాయని చెప్పడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాల అమలును ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్న ప్రధాన ఉద్దేశంతోనే సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ సుపరిపాలన అందిస్తున్నా రన్నారు. గత ప్రభుత్వం 12 లక్షల కోట్లు అప్పుచేసిందని .. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి తరలి వస్తున్నారని, రూ. సుమారు 10 లక్షల కోట్లు పెట్టు బడులు వచ్చాయని అన్నారు. రానున్న నాలు గు ఏళ్ల కాలంలో 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులు అందజేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. గత వైకాపా ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి ప్రజా తిరుగు బాటుతో ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిందని అన్నారు. మహిళలకు ప్రతిఏటా మూడు ఉచిత గ్యాసు సిలెండర్లు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు వచ్చే నెల 15 నుంచి తేదీ నుండి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే రూ 6 వేలకు అదనంగా రూ.14 వేలు కలిపి మూడు విడతలుగా మొత్తం రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని అన్నారు. మరో 75 క్యాంటీన్లు ప్రారంభించడం జరుగతుందని అన్నారు.

**దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయాన్ని ఇచ్చారు**

రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఒక దుర్మార్గుడైన జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని అన్నారు. వేల కోట్ల రూపాయలు మద్యంలో అవినీతి జరిగిందని, లిక్కర్ డాన్ జగన్ రెడ్డి అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2019లో 151 సీట్లు గెలవడంతో జగన్మోహన్ రెడ్డికి తలపొగరు బాగా పెరిగిందని, అందువలనే రాష్ట్రంలో ఐదేళ్ల పాటు అరాచక పాలన సాగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వైకాపారాష్ట్రంలో ఐదేళ్ల పాటు అరాచక పాలన సాగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వైకాపా పార్టీ లాగా గాలికి పుట్టలేదని .. దివంగత నేత ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ అని అన్నారు. 2019 తర్వాత రాష్ట్రం పేరు చెప్తే ఇతర రాష్ట్రాల వారు భయపడే పరిస్థితిని తీసుకు వచ్చారని .అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లాంటి ఒక అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉండడం వన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం మని అన్నారు. గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పల్లె పండుగ అనే కార్యక్రమం చేపట్టి 5000 వేల కోట్లతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. 4000 కోట్లతో గుంతల మయంగా మారిన రాష్ట్ర రోడ్లను ఏడాది కాలంలోనే అభివృద్ధి చేశామని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధివైపు పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకమే మా బలం

**- మంగళపాలెంలోసుపరిపాలనకు**

**తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

**- చంద్రబాబు నాయకత్వం ఫలిస్తోంది**

**సంక్షేమం తలుపు తడుతోంది**

**- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**





కొత్తవలస:-ఎల్లో సింగం ప్రతినిధి :

కొత్తవలస:- కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగు దేశం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పాల్గొన్నారు... ఈ సందర్భంగా మంత్రికి మండల తెలుగు యువత కోరుబిల్లి ఉపేంద్ర మరియు తెదేపా వర్గీయులు ఘన స్వాగతం పలికారు. వర్షంలో సైతం గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించి ప్రజలకు అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు పొందుపరిచిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా... లేదా అని అడిగి వివరంగా తెలుసుకోగా ప్రతి ఒక్కరూ తమకు పథకాలు ద్వారా లబ్ది చేకూరిందని, కూటమి పాలనతో మా బ్రతుకులు మారాయని చెప్పడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాల అమలును ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్న ప్రధాన ఉద్దేశంతోనే సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం 12 లక్షల కోట్లు అప్పుచేసిందని .. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి తరలి వస్తున్నారని, రూ. సుమారు 10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని అన్నారు. రానున్న నాలుగు ఏళ్ల కాలంలో 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులు అందజేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. గత వైకాపా ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి ప్రజా తిరుగు బాటుతో ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిందని అన్నారు. మహిళలకు ప్రతిఏటా మూడు ఉచిత గ్యాసు సిలెండర్లు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు వచ్చే నెల 15 నుంచి తేదీ నుండి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే రూ 6 వేలకు అదనంగా రూ.14 వేలు కలిపి మూడు విడతలుగా మొత్తం రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని అన్నారు. మరో 75 క్యాంటీన్లు ప్రారంభించడం జరుగతుందని అన్నారు.

**ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధివైపు పయనిస్తుందని అన్నారు.**

ఈ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే %డ% ఏపీ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ,ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల - రామకుప్పం లో శుభ్రత లోపం పై ఎం ఆర్ పి ఎస్ ప్రతినిధుల అభ్యంతరం

రామకుప్పం: జూలై 21/(ఏల్లో సింగం)



ఆంధ్రప్రదేశ్ పభుత్వం వారి సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ ఎస్టి మరియు ఓబిసి వర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, నివాస సదుపాయాలు, మరియు అన్ని విధాలైన మద్దతుతో విద్యను అందించేందుకు ఏర్పాటయ్యాయి.అయితే, ఇటీవలి రోజులుగా రామకుప్పంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుభ్రత అభావం స్పష్టంగా కనిపిస్తోంది. సిబ్బంది కొరత కారణంగా వసతి గృహాలు, స్నానాల గదులు పూర్తిగా అస్తవ్యస్థంగా మారి, దుర్వాసన వ్యాపించి, విద్యార్థుల ఆరోగ్యానికిముప్పుగా మారాయి. గత వారం రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం కార్యక్రమంలో చిత్తూరు జిల్లా డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ప్రకాష్ మాదిగ మరియు కుప్పం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అశోక్ గజపతి రాజుసైకిల్ ను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి మద్దిల ప్రవీణ్ ఆయన అందజేశారు.

విజయనగరం ఎల్లో సింగం న్యూస్



శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమితులైన సందర్భంగా, గతంలో ఆయనకు పార్టీ కార్యకర్తలు ఇచ్చిన సైకిల్ ను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ఉండాలనే ఉద్దేశంతో విజయనగరం పట్టణం కు చెందిన తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి మద్దిల ప్రవీణ్ ఆయన అందజేశారు. ఈ సైకిల్ ను ఆయన గతంలో వివిధ పార్టీ కార్యక్రమాలలో, అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్ర లో ఉపయోగించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in